చంద్రన్నా.. తల్లికి వందనం ఎక్కడన్నా..!



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ. 15 వేలు చొప్పున డబ్బులు ఇస్తామని చెప్పి ఇప్పుడేమో చూస్తోంటే భయంవేస్తోంది అంటున్నారు. పులివెందుల మున్సిపాలిటీ, మండల పరిధిలో 1 నుంచి 12 వ తరగతి వరకు 16,614 మంది విద్యార్థులు ఉన్నా రు. ప్రభుత్వం చెప్పిన విధంగా వీరి ఖాతాల్లోకి ఇప్పటికే డబ్బులు జమచేయాలి. ఇప్పటివరకు డబ్బులు జమ చేయలేదు.

– జయ, పులివెందుల

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు..



బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసుకున్నాను అయితే ఇప్పటికి ఉద్యోగం రాలేదు. చంద్రబాబునాయుడు నిరుద్యోగ భృతి ఇస్తాననడంతో ఆశపడ్డాను. ఉద్యోగం వచ్చేవరకైనా ఈ భృతి ఆదుకుంటాదనకున్నాను. నమ్మకంతో ఓటు వేసినందుకు నట్టేట ముంచుతున్నారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.

– సయ్యద్ ఖలీల్‌బాషా, ఓబుళనాయునిపల్లె, చక్రాయపేట

మహిళలకు ప్రతి నెలా రూ.1500 అమలు చేయాలి



మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీని తక్షణం అమలు చేసి మాట నిలబెట్టుకోవాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. జగనన్న అయితే ఇప్పటికే ఈ పథకాలు అమలు చేసేవారు. కూటమి నేతలకు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలి. తల్లికి వందనం కూడా తక్షణం విడుదల చేయాలి. మహిళల నిరీక్షణకు ముగింపు పలకాలి.

–డి.సరోజమ్మ, అంధుల కాలనీ, కమలాపురం

ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉత్తిత్తిదేనా..!



టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్‌కళ్యాణ్ ఆ పార్టీ నాయకులు ప్రచారం ఊసరగొట్టి మహిళలను నమ్మించి మోసం చేశారు. ఇప్పుడప్పుడే ఇవ్వలేమంటూ ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవర్తించడం హాస్యాస్పదంగా ఉంది. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం.

– శిరీష, లింగాల

అన్నదాత సుఖీభవ కోసం ఎదురు చూస్తున్నాం



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలవుతున్నా రైతులకు అందజేస్తామని చెప్పిన అన్నదాత సుఖీభవ పథకం గురించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైపోంది. పంటలసాగు, ఎరువులు, విత్తనాలకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాము. గత ప్రభుత్వం సకాలంలో రైతులకు రైతు భరోసా అందించింది.

– ఆర్.శివారెడ్డి, రైతు, కొత్తసంగటిపల్లె,పెండ్లిమర్రి

ఉచిత ప్రయాణాన్ని అమలు చేయాలి




మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని వెంటనే అమలు చేయాలి. ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని బలంగా హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు దాటినా ఈ పథకం అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు.

– నారాయణమ్మ, గొందిపల్లి, వేముల

బాబు ష్యూరిటీ..
మోసం గ్యారెంటీ

సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్



'అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు పక్కాగా అమలు చేస్తామని కూటమి నాయకులు ఎన్నికల ముందు ఊరూ.. వాడా ప్రచారం చేశారు. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సహాయం అన్నదాతా సుఖీభవ పథకం కింద అందజేస్తాం.. ఎంత మంది పిల్లలు చదువుతుంటే అందరికీ రూ. 15 వేలు తల్లికి వందనం పేరిట ఇస్తాం... ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం.. నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇస్తాం.. ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఖాతాలకు జమచేస్తాం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని.. ఇలా తమ మేనిఫెస్టోలో చేర్చి భారీగా ప్రచారం చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేశారు. ఖరీఫ్ వ్యవసాయం ప్రారంభమైంది. రైతాంగం పంటల సాగు పనుల్లో ఉన్నారు. అయినా వారికి సాయం ఇవ్వలేదు. ఇలా చెప్పిన ప్రతి పథకం ఇంత వరకూ అతీ గతీ లేదు. గత ఐదేళ్లలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెప్పినవి చెప్పినట్లుగా పథకాలన్నీ పక్కాగా అమలు చేసింది. దీంతో ప్రజలు గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే కచ్చితంగా హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.



ప్రతి మహిళకు నెలకు
రూ.1500

నియోజకవర్గం	అర్హులు	నిధులు రోజుకు (రూ. కోట్లలో)
పులివెందుల	94,307	141.46
కమలాపురం	67,000	10.05
జమ్మలమడుగు	1,02,564	184.61



నిరుద్యోగ భృతి

నియోజకవర్గం	అర్హులు	నిధులు రోజుకు (రూ. కోట్లలో)
పులివెందుల	31,093	93.27
కమలాపురం	73,619	22.08
జమ్మలమడుగు	85,500	25.65



టీడీపీ ఒక్కో ఏడాదికి
అన్నదాతా సుఖీభవకు కేటాయించాల్సింది

నియోజకవర్గం	అర్హులు	నిధులు (రూ. కోట్లలో)
పులివెందుల	50,840	101.6
కమలాపురం	38,000	76.00
జమ్మలమడుగు	27,640	27.66



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి
తల్లికి వందనం అందాల్సిన సాయం

నియోజకవర్గం	అర్హులు	నిధులు (రూ. కోట్లలో)
పులివెందుల	35,332	52.99
కమలాపురం	37,194	55.80
జమ్మలమడుగు	25,881	38.82



ప్రతి ఇంటికి
3 గ్యాస్ సిలిండర్లు

నియోజకవర్గం	అర్హులు	నిధులు (రూ. కోట్లలో)
పులివెందుల	54,998	14.07
కమలాపురం	73,619	18.83
జమ్మలమడుగు	71,532	18.30



మహిళలకు
ఉచిత బస్సు ప్రయాణం

నియోజకవర్గం	అర్హులు
పులివెందుల	94,307
కమలాపురం	1,37,802
జమ్మలమడుగు	71,532

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి



కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఇంత వరకూ దాని అమలుపై చర్చించలేదు. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఇలానే నిరుద్యోగ భృతి చెప్పి ఏఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. చెప్పిన హామీని నిలబెట్టుకోవాలి.

– డెవిడ్, వినాయకనగర్ కాలనీ, యర్రగుంట్ల

తల్లికి వందనం కోసం ఎదురు చూస్తున్నాం



ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు చెప్పిన విధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.15 వేలు వస్తుందని ఎదురుచూస్తున్నాం. నాకు ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. వారిని వేంపల్లె లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నా. నలుగురికి రూ.60 వేలు పడతాయని ఆశిస్తున్నాను.

– లక్ష్మీదేవి, వేంపల్లె

సకాలంలో రైతుకు సాయం అందించాలి



ఎన్నికల ప్రచారంలో ప్రతి రైతుకు రూ.20 వేలు అందిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి 45 రోజులు దాటుతోంది. ఇంతవరకు ఎటువంటి స్పష్టత లేదు. పంటల సాగు సమయంలో ఆర్థిక సాయం అందిస్తే రైతులకు కాస్త ఊరట కలుగుతుంది. తరువాత అందిస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదు. దేశానికి వెన్నుముఖ లాంటివాడు రైతు. చెమటోడ్చి పంటలు సాగుచేసి ఎదురు చూస్తాడు. పండించిన పంటకు గిట్టుబాటు ధర అందకపోతే రైతు పరిస్థితి వర్ణనాతీతం. రైతును ప్రభుత్వాలు ఆదుకోవాలి తప్ప మోసం చెయ్యొద్దు.

– గంగిరెడ్డి, రైతు, అంకిరెడ్డిపల్లె, వీరపునాయునిపల్లె

చంద్రబాబూ... రూ.1500లు ఎక్కడ బాబూ..!



ఇంటిలోని ప్రతి ఆడబిడ్డకు రూ.1500లు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో గొప్పలు చెప్పిన టీడీపీ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను మర్చిపోయారు. పులివెందుల మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా 27,871 మంది మహిళలు ఉన్నారు. మేమందరం రూ.1500 కోసం ఎదురుచుస్తున్నాము. తల్లికి వందనం కూడా తక్షణం విడుదల చేయాలి. చంద్రబాబు మాట నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నాము.

– నాగమునెమ్మ, పులివెందుల

రైతు భరోసా

ఒక్కో ఏడాదికి
అందిన సాయం



నియోజకవర్గం	అర్హులు	నిధులు (రూ. కోట్లలో)
పులివెందుల	46,885	63.29
కమలాపురం	33,268	44.90
జమ్మలమడుగు	27,640	37.31

అమ్మ ఒడి



ఒక్కో ఏడాదికి
అందిన సాయం

నియోజకవర్గం	అర్హులు	నిధులు (రూ. కోట్లలో)
పులివెందుల	29,049	43.57
కమలాపురం	19,318	28.98
జమ్మలమడుగు	22,881	34.32

ఉచిత బస్సు ప్రయాణం కల్పించండి



ప్రభుత్వంలోకి రాకముందు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వంలోకి వచ్చి రెండు నెలలు కావస్తోంది ఇప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు. మాలాంటి పేదవారికి ఈ ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందనుకున్నాం. పక్క రాష్ట్రంలో మరుసటిరోజే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలి.

– దేవిరెడ్డి మునెమ్మ, ధన్నవాడ, మైలవరం

మహిళలను మోసం చేసిన చంద్రబాబునాయుడు



ఎన్నికల ముందు మోసపూరిత మాటలతో మహిళలను నమ్మించి సీఎం పీఠం ఎక్కాడని, మోసం చేయడం చంద్రబాబు నైజమని మరోసారి రుజువైందన్నారు. ఎన్నికల ముందు ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, మహిళలకు బస్సు ఫ్రీ అనడంతో మహిళా లోకం ఎంతో ఆశతో ఉన్నాం. కానీ మా నోట్లో దుమ్ముకొట్టి మోసం చేశారు. ఏ నాయకుడు ఇలాంటి మోసపూరిత హామీ ఇవ్వకూడదని ఆశిస్తున్నామన్నారు.

– లక్ష్మీదేవి, సింహాద్రిపురం

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లింగాల : స్థానిక ప్రభుత్వ ప్రాథమిక శిక్షణ సంస్థలో 2024–25 నాల్గవ విడత ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘురామిరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఐటీఐ.ఏపీ.జీఓవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు లింగాల ఐటీఐ కళాశాలలో వెరిఫికేషన్ చేయించుకోవాల్నారు. ఈనెల 28వ తేదీన జరిగే ఇంటర్వ్యూలకు ఓరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

గోడ పత్రాల ఆవిష్కరణ

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక సత్రంబడి ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ చంద్రశేఖరరావు ఉపాధ్యాయులతో కలిసి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 25 తేదీన హైస్కూల్ స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ సంస్థ ప్రతినిధి గంగాధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ బోల్తా

టాస్క్‌ఫోర్స్ : వల్లూరు మండలంలోని అంబవరం సమీపంలో బుధవారం అక్రమ ఇసుక ట్రాక్టర్ బోల్తా పడ్డ సంఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. పాపాఘ్ని నదిలో ఏర్పాటు చేసిన ఓ అనధికార ఇసుక క్వారీ నుంచి ప్రతి రోజు వందలాది వాహనాల్లో ఇసుక అక్రమంగా తరలుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బుధవారం నదిలో అక్రమంగా ఇసుకను అంబవరం మీదుగా కడప పట్టణానికి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా వున్న పెద్దపుత్త గ్రామానికి చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ట్రాక్టర్‌కు సరైన పత్రాలు లేని కారణంగా గాయపడ్డ వ్యక్తిని గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేటు వాహనంలో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

వినూత్న పద్ధతిలో నర్సుల నిరసన

పులివెందుల రూరల్ : పట్టణంలోని వైఎస్సార్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులు మూడవ రోజు బుధవారం వినూత్న పద్ధతిలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. జీఓ 115ను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో పనిచేసే ఏఎన్ఎంలకు మేము వ్యతిరేకం కాదన్నారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సులందరిని రెగ్యులర్ చేయాలని వారు ర్యాలీ నిర్వహించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఎఎన్ఎంలు బుధవారం భోజన విరామ సమయంలో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. జీఓ 115ను వెంటనే రద్దు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే వరకు తమ పోరాటం సాగిస్తామన్నారు.



ప్రభుత్వాసుపత్రి ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న నర్సులు

నిబంధనల ప్రకారమే గోకులాలు నిర్మించాలి

కమలాపురం : గ్రామీణ ప్రాంత పాడి పరిశ్రమ రైతులు వలసలు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన గోకులాల నిర్మాణం నిబంధనల ప్రకారమే నిర్మించాలని డ్వామా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయ్‌భాస్కర్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో క్లస్టర్ పరిధిలోని టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన షెడ్ల నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొలతలు తీయడం, ఎం-బుక్ రికార్డు చేసే విధానం పై శిక్షణ నిచ్చారు. క్వాలిటీ విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని సూచించారు. క్లస్టర్ ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామి పథకంలో యాక్టివ్ జాబ్ కార్డు ఉన్న వారికి, ఎస్సీ, ఎస్టీలు, పీహెచ్‌సీలకు ప్రాధాన్యత ఇచ్చి షెడ్లు మంజూరు చేయాలన్నారు. 10 శాతం రైతు వాటా చెల్లిస్తే ప్రభుత్వం 90 శాతం రాయితీ ఇచ్చి షెడ్లు నిర్మిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పార్థసారధి, క్లస్టర్ పరిధిలోని కమలాపురం, పెండ్లిమర్రి, చెన్నూరు, వల్లూరు, వీఎన్‌పల్లె, సీకేదిన్నె, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల టీఏలు, ఈసీలు, జేఈలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పార్నపల్లె విద్యార్థి ఎంపిక

లింగాల : ఈనెల 15వ తేదీన అనంతపురం ఎస్‌కే యూనివర్శిటీలో జరిగిన అండర్-14 సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ మీట్‌లో పార్నపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి బి.నాగచైతన్య ఎంపికై త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అర్హత సాధించారు. అలాగే లింగాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ సెలెక్షన్లలో భాగంగా నియోజకవర్గ కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల హెడ్మాస్టర్, పీఈటీలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థితో హెడ్మాస్టర్, తదితరులు

సంక్షిప్తం

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

వేంపల్లె : స్థానిక గండి రోడ్డులో ఉన్న ఆల్ -ఆమీన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మెగా ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎస్ ఎఫ్ బాషా, డాక్టర్ షాహిన్‌లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవలు పొందవచ్చునన్నారు.

జోనల్‌స్థాయికి ఎంపికైన విద్యార్థి

వేంపల్లె : స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో బుధవారం స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల చెందిన విద్యార్థి జి.వి.కృష్ణ యోగా అండర్-17 విభాగంలో జోనల్‌స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

ఘనంగా పౌర్ణమి గ్రామోత్సవం

వల్లూరు : పుష్పగిరిలో పౌర్ణమి గ్రామోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శ్రీ కామాక్షీ వైద్యనాథస్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములను వేరు వేరు పల్లకీలపై ఆశీనులను చేసి మాడ వీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

కుష్టు, టీబీ వ్యాధుల నిర్మూలనపై వగాహన

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఫుడ్‌అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్, కళాశాల ఆరోగ్య విభాగం, చిన్నరంగాపురం సంయుక్తంగా కుష్టు వ్యాధి, టీబీ వ్యాధి నిర్మూలన, వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం .మాధవ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణులు జయమ్మ నివేదితలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విరివిగా రుణాలు మంజూరు చేయాలి

పులివెందుల టౌన్ : బ్యాంకర్లు డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా ఎల్‌డీఎం జనార్దన్‌రావు, డీఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్‌లు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

చక్రాయపేట : మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగనున్నట్లు ఎంపీడీవో సోమశేఖర్ తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీ, అన్నిశాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఏపీఎం పనితీరుపై డ్వాక్రా మహిళలు అసంతృప్తి

తొండూరు : మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలు వెలుగు అధికారి ఏపీఎం పనితీరుపై తీవ్రంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా కొన్ని డ్వాక్రా సంఘాల నుంచి మహిళలు వైదొలుగుతున్నట్లు సమాచారం. పలు గ్రామాల యానిమేటర్ల చేతివాటాలు ఎక్కువ అవుతున్నాయని, కొన్ని సంఘాల వారికే ప్రాముఖ్యత ఇస్తుండటంతో డ్వాక్రా మహిళలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ విషయాలు ఏపీఎం దృష్టికి తీసుకపోయినా ప్రయోజనం లేదని మహిళలు అన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

సింహాద్రిపురం : స్థానిక జెడ్పీ హైస్కూలులో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో కృష్ణమూర్తి పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

దేవస్థానాల హుండీల లెక్కింపు

వేంపల్లె : స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం(ఎద్దుల కొండ)ల అనుసంధానమైన ఆంజనేయస్వామి, కడప రోడ్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి, వృషభాచలేశ్వరస్వామి ఆలయాల్లో ఆలయ ఇన్‌స్పెక్టర్ శివయ్య పర్యవేక్షణలో బుధవారం స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈఓ విశ్వనాథరెడ్డి తెలిపారు. మొత్తం హుండీలు లెక్కించగా రూ. 1,95,479ల నగదును భక్తులు సమర్పించారని తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం

జమ్మలమడుగు : పరిసరాలను అందరం పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని చేపట్టారు.

పంటకోత ప్రయోగాలను పక్కాగా చేపట్టాలి

కమలాపురం : ఖరీఫ్-2024లో సాగు చేసిన పంటల్లో పంటకోత ప్రయోగాలను పక్కాగా చేపట్టాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో మండల పరిధిలోని వీఏఏలకు పంటకోత ప్రయోగాలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ సాగు చేసిన పంట దిగుబడి అంచనా వేసేందుకు చేసే ఈ పంటకోత ప్రయోగాలను చేపట్టాలన్నారు.

పొలాలకు పరిహారం, ఉద్యోగం ఇవ్వాలి

వేముల : యురేనియం వ్యర్థ పదార్థాలను తరలించే పైపులైన్ లీకై వ్యర్థ జలాలతో నిండిన పొలాలకు పరిహారం, ఉద్యోగం ఇవ్వాలని టీడీపీ నాయకుడు శ్రీనాథరెడ్డి యురేనియం అధికారులకు సూచించారు. బుధవారం కె.కె.కొట్టాల గ్రామ సమీపంలో పైపులైన్ లీకైన ప్రాంతాన్ని యురేనియం అధికారులు, తహసీల్దార్ ఇందిరా రాణిలు పరిశీలించారు.

భూముల ఆక్రమణపై విచారణ

ముద్దనూరు : మండల కేంద్రంలోని సుమారు 50 ఎకరాల భూములను అక్రమంగా పొందారని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం విచారణ చేపట్టారు. మండలంలోని వీరారెడ్డి అనే వ్యక్తి తనకు వారసత్వంగా వచ్చిన భూములను కొంతమంది కాజేసారని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దారు రామకుమారి పలువురుని విచారించారు.

భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెండ్లిమర్రి : వెల్లటూరు గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానం భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం దేవస్థానం వద్ద గ్రామానికి చెందిన ప్రజలు నిరసన తెలిపారు. వెల్లటూరు రెవెన్యూ పొలం సర్వే నంబర్ 192,193-2లో అక్రమార్కులు భూమిని అక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

లింగాల : మండలంలోని వెలిదండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి వరదరాజులస్వామి ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు, వెలిదండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కె.వి కర్ణపాపాయపల్లె ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ బాల సంజీవులు తెలిపారు.